
REGED No N 45

దయచేయుండి!
మీకుటుంబ అవసరముల
కన్నిటికి—
ఆదర్శ కేంద్రము
ఆనందభాండార్
సుల్తానుబజారు
కందస్వామి మార్కెట్టువద్ద
హైదరాబాదు - దక్కన్
ప్రొప్రైయిటరు
మంత్రిప్రగడ వేంకటేశ్వరరావు



ప్రతి సోమ, గురు వారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక.

సంపుటము ౧౮ ● హైదరాబాదు దక్కన్ ... సోమవారము ● సంచిక

● ఎవ్వరికొరకీయుద్ధం? — భూలాభాయి

● ఈ ప్రభుత్వం బాధ్యతా రహితమైనది:- — ఖయూం

● హిందూస్థానం పెద్దజయిలు:- — రంగా

● వైస్రాయి మంత్రాంగము సిగ్గుచేటైనది- — దేశాయి

ఢిల్లీశాసనసభలో ప్రభుత్వ పరాజయం

ఇండియా ప్రభుత్వానికి సప్లయిలను నిరాకరించుచూ ... ఢిల్లీ శాసన సభవారు ప్రతిపాదించిరి. ... చర్చలు జరిగెను. ... ఉపన్యాసాలు జరిగెను. ... ప్రభుత్వము ... ఓడిపోయెను.

ఖయూంగారు శాసనసభా చర్చలు ప్రారంభించిరి. ప్రభుత్వానికి ... అంగీకరించరాదనియు ... చర్చ ప్రారంభిస్తూ ఇట్లనెను. "ఈ ప్రభుత్వం ఎవ్వరికిన్నీ బాధ్యత వహించినట్టిదికాదు. ఈ యుద్ధాన్ని ప్రజల స్వాతంత్ర్యానికై చేస్తున్నామని ..."

... చాలా తెలివితో మాట్లాడిరి. ఆ తెలివిని తునకలు తునకలుగా భూలాభాయిగారు తుంటలు చేసివేసిరి.

దేశాయిగారిట్లనిరి. "ఈ మంత్రులు ఎవ్వరి ప్రతినిధులయ్యా? ఏరిని దేశములో ఎవ్వరంగీకరిస్తారు. ... కాంగ్రెసు జైలుకు పోయిన కాలములో యీ మంత్రులు దేశానికపకారం చేసిరి. వారి విధానము సర్వదా ... హోంశాఖమంత్రి ఇప్పుడే మాట్లాడుచూ జెయిళ్లలో ... మంది మాత్రమే ఉన్నారు ..."

ని. రా. ఆంధ్ర సారస్వతపరిషత్తు

గోపాలపేట ...

మేకు పాయల జాతర

మద్యనిషేధ ప్రచారము.

గమనిక

వచ్చే గురువారం 15-3-45 నాటి పత్రిక సంవత్సరాది పండుగ సెలవుపల్ల పత్రిక వెలువడదు:

సంవత్సరాది పండుగ నిర్ణయం

అధిక చైత్రమాసం వచ్చినప్పుడు సంవత్సరాది పండుగ నిజమాసంలో చేయవలెనా లేక అధిక మాసములో చేయవలెనా అనే ప్రశ్న ఉత్పన్నమవుచున్నది. ఈ విషయమునై ...

సిద్ధాంతి ...

యుద్ధవార్తలు

... బెంగాలు పై దాడులు ...

మిలిటరీసుంకం పోనేపోదా?!

గోలకొండ పత్రికలో రెండుమారులు ప్రజలు మొరపెట్టుకొన్నారు. ... గోలకొండ పత్రికలో సంపాదకీయముకూడా వచ్చెను. ...

... సుంకమిచ్చినరైతు

తృణధాన్యాలు

తృణధాన్యాలంటే జొన్న, చోళి, సజ్జ, కొర్ర ... తృణధాన్యాలు ...

ఇవి బియ్యంకంటె పుష్టికరం, ఆరోగ్యప్రదమైన ఆహారాలు. ...

	ప్రస్తుతం మనఆహారం (ఔన్సులు)	ఆరోగ్యంగా ఉండాలంటే (ఔన్సులు)
రోజుకుమనిషికి.		
బియ్యం	[illegible]	[illegible]
తృణధాన్యాలు	[illegible]	[illegible]
పాలు	[illegible]	[illegible]
పప్పుదినుసులు	[illegible]	[illegible]
కాయగూరలు	[illegible]	[illegible]
ఆకుకూరలు	[illegible]	[illegible]
దుంపలు	[illegible]	[illegible]
పప్పు		[illegible]
ఇంధనశక్తి (ఇది	—	—

(సశేషం)

ఆంధ్రవిద్యాలయం

... ఆంధ్ర విద్యాలయము పోషించినారు.

12 మార్చి 1944 నుండి

నిలువచేలైత్రే అమ్మకము

ధరలలో అధికమైనతగ్గింపు

మా ప్రత్యేక ధరలకొన్ని యీక్రింద ఇస్తున్నాము

బెంగళూరు ... సిల్కుచీరెలు క్రొత్త డిజైనులలో ...

బెనారెస్ సిల్కు చీరెలు ...

బెనారెస్ ... సిల్కు ...

మధుర చేనేత చీరెలు ...

బెనారెస్ చీరెలపైన ప్రత్యేకంగా రూపాయికి అణా తగ్గింపు

త్వరగా రండి, ఈయవకాశమును విడిచిపెట్టకండి.

బెనారెస్ ...

కింగ్స్ వే సికింద్రాబాదు

గోలకొండపత్రిక

తారణ సం ఫాల్గుణ బ॥ ౧౩ సోమవారము

మన తిండి

హైదరాబాదు ప్రభుత్వమువారు మహబూబ్‌నగరు ద్వారా తెలంగాణా జిల్లాలలోని కొన్ని గ్రామాలలో జనుల తిండిని పరీక్షింపజేసియుండిరి. ఈమధ్య మరల అవే గ్రామాలలో రెండో పరీక్ష చేయించినారు. ఫలిత మేమంటే జనుల తిండిలో అంతగా భేదముకానరాలేదట. మహారాష్ట్రులోనివారు జొన్నరొట్టెలు తింటూఉన్నందున వారి ఆరోగ్యంమేలేనట కాని తెలంగాణావారిస్థితియే శోచనీయముగా ఉన్నదట. తెలంగాణాస్థితి అన్నివిధాలా శోచనీయమని అక్కడ వచ్చిననాటినుండి అందరూ గుర్తించియే యున్నారు. ఆర్థికముగా, రాజకీయముగా వైజ్ఞానికముగా వ్యవసాయికముగా అన్నివిధాలా తెనుగువారు [illegible]. దానికితోడు ఈ అధ్వాన్నముతిండి కూడా జతఅయినది.

తెలంగాణావారికి తిండిలోపమెందుకు కలిగినది? అని విచారించగా అది వారు [illegible] స్పష్టమగును. వారు తెల్లని పిప్పివంటి బియ్యాన్ని తింటారు, వారి తిండిలో బలపదార్థాలు లేవు, మాంసాహారులైనా [illegible] అధ్వాన్నము. తెనుగువారికి కారము చింతపులుసు చాలాయిష్టం. ఈరెండున్నూ చాలా చెడ్డవస్తువులు. రొట్టెలు తినుట తెనుగువారికి అలవాటుతక్కువ. [illegible] రొట్టెలంటే [illegible]. జొన్నరొట్టెలు తినకున్నా కనీసం గోధుమరొట్టెలైనా తినరాదా? అదియు వారికలవాటులేదు. పండుగదినాలలోనే కాస్త గోధుమలకు గిరాకీ తగులుతుంది. పండ్లు తినుట చాలాతక్కువ. పాడిమరీతక్కువ.

తెలంగాణాలోని జిల్లాలలోనే కొన్ని ప్రత్యేక వ్యాధ్యుత్పత్తి జరుగుచున్నదని పరిశోధనలో తెల్పినారు. అన్నిజిల్లాల పయికి మహబూబునగరుజిల్లా జనుల అనారోగ్యానికి ప్రథమస్థానం వహించిన దనియు. మహబూబునగరు నల్లగొండ రాయచూరుజిల్లాలలో [illegible] ఫ్లూరోసిస్ అనే వ్యాధి ముదురుతున్న దనియు తెల్పినారు.

ఏ బి. విటమిన్లలోపము విశేషముగా జనుల తిండిలో కానవస్తుందనియు తేల్పినారు. ప్రభుత్వమువారు జనులకు సరియగు ఆహారమేదో నిర్ణయించి కరపత్రాలను ప్రకటిస్తున్నారనియు తెలిపినారు. ఇదిచాలా మంచికార్యము దీనికోపాటు ప్రభుత్వమువారు [illegible] జనుల తిండిలోపము రాకుండా చూడవలసిందని సూచిస్తున్నాము. ఎందుకనగా గతమాసం కలకత్తాలోని డాక్టర్ల పరిశోధనవల్ల [illegible] అన్నివిధాల జనుల ఆరోగ్యం [illegible] మున్నగు వ్యాధులెక్కువైన వనియు తెల్లడియయ్యెను. హైదరాబాదు [illegible]

తెనుగువారి తిండిలో సత్తాలేదు. ఉత్తరహిందూస్థానములోని జనుల తిండి పైకి దక్షిణదేశమువారి తిండి అనగా ఆంధ్ర [illegible]

గాని చేసినపిమ్మట ఉంది కొన్ని వారాలపాటు వారిదేశములోని వివిధప్రాంతాల జనులు తిను తిండిని వాటికి వేరువేరుగా పెట్టి తర్వాత వాటినన్నిటిని తూచినారు, ఫలిత మిట్లుండెను. మద్రాసీయొక్క తూకము ౧౫౫ గుంజలు, బెంగాలీయొక్క ౧౮౦, కన్నడీయొక్క ౧౮౫, గూర్ఖాయొక్క ౨౦౦, మరాటీయొక్క ౨౨౦. పఠానుయొక్క ౨౩౦, సిక్కుయొక్క ౨౩౫ గుంజలు తూగెను. దీనివల్ల తేలిన దేమనగా మదరాసీభోజనము సర్వవిధాలా అధ్వాన్నమైనట్టిది. ఉత్తరహిందూస్థానంవారు సమృద్ధిగా పాలుతాగుతారు. మనకది కరువైపోయినది. సగటున ప్రతిదినము వివిధమండలాలలోని ప్రతిమనిషి త్రాగే పాలలెక్క ఔన్సులలో ఇట్లు నిర్ణయమైనది సింధులో ౧౮ ఔన్సులు: పంజాబు ౧౫ అయోధ్య ౭, సరిహద్దుసూబా ౬. బొంబాయి ౫న్నర. మైసూరు ౪న్నర, హైదరాబాదు ౪ గింటికి కాస్త తక్కువ (౩.౯) మద్రాసు మూడున్నర ([illegible]) చిన్నిటి సింధులో పంజాబులోని జనులు సగటున ప్రతిదినం త్రాగే పాలలో నాల్గవవంతే హైదరాబాదులో త్రాగుచున్నారు. ఆరోగ్యముకూడా అదే మోతాదులో ఉంటే యేమిచిత్రం! ఈ దుస్థితిని తొలగించుకొనవలెనంటే మనం మన నిత్యభోజనంలో మార్పులుచేసుకోవలెను. బియ్యం తగ్గించి గోధుమలు, సజ్జలు, జొన్నలు ఎక్కువ అలవాటుచేసుకొనవలెను. అంతర్జాతీయ పరిశోధకసంఘమువారు భారతదేశానికి సరియగు ఆహారమెట్లుండవలెనో ఈ క్రిందివిధముగా నిరూపించినారు. ప్రతివారు ప్రతిపూట యీ క్రిందివిధమైన మోతాదులో భుజిస్తే అది సరియగు ఆహారమగునని నిర్ణయించినారు.

వస్తువు	శాకాహారులకు ఔన్సులు	మాంసాహారులకు ఔన్సులు
తృణధాన్యాలు ([illegible])	౨౦	౨౦
పప్పుధాన్యాలు	౩	౩
కూరగాయలు	౧౨	౭
పండ్లు	౨	౨
నూనెలు	౨	౧
పాలు	౭	౭
చక్కెర	౨	౨
మాంసం చేపలు గుడ్లు		౪
మొత్తము	౪౮	౪౬

తెలంగాణావారు తమ ఆహారములో మార్పులు కావించుకొని మంచి ఆరోగ్యమును పొందగలరని సూచిస్తున్నాము.

చేనేత పారిశ్రామికుల హైదరాబాదు నగరయాత్ర

శంకరంపేట

[illegible] శంకరంపేట [illegible] చేనేత [illegible] శ్రీ [illegible]

మెదకుజిల్లా రైతుల మొర

రసద్ అధ్యక్షునికి మెదకు రైతులు సాముదాయిక విజ్ఞప్తిని (మెహజర్) ఇట్లు పంపుకొన్నారు, [illegible] ధరలు తక్కువ అని ప్రభుత్వం గుర్తించి వలాదు నాల్గురూపాయలు హెచ్చించెను. కాని కార్పొరేషన్ [illegible] మెదకుజిల్లా భూములు వెలితలని నిర్ణయించి వల్లాదు ౩ రూ॥ తగ్గించినారు. ఫలిత మేమనగా రైతులవద్ద వడ్లుకొన్నలు తీసుకొని ఇతర జిల్లాలవారికి ౪ రూపాయలు ఎక్కువయిస్తే మాకు ౧౦రూ॥ మాత్రమే యిస్తున్నారు.

తెలంగాణలోని యితర జిల్లాల జొన్నలకు మెదకు జొన్నలకు ఏమిన్ని భేదంలేదు. పైగా మెదకు జొన్న లేమేలైనవని ఇదివరలో అందరూ మా జొన్నలనే పసందు చేసిరి. కాని కార్పొరేషన్‌వారు అన్యాయం చేసినారు. తెలంగాణా భూములపైకి మెదకుభూములే శ్రేష్ఠమైనవిగా పరిగణింపబడినవి. ౧౩౫౩ ఫసలీ జొన్నలకు అన్నిజిల్లాలకిచ్చినట్లుగా సమానముగు ధరమాకున్నూ ఇచ్చి యిప్పుడీ అన్యాయం చేయుటం యీ వస్తువుల ధరలు పెరిగి జీవించటం దుర్భరమైన కాలములో మాకుమాత్రమే ధర తగ్గించి యియ్యటం కష్టహేతువై యున్నది, కావున ప్రభుత్వంవారనుగ్రహించి అన్నిజిల్లాల రైతులకిచ్చినట్లుగా మా జిల్లాకున్నూ జొన్నలకు ౪ రూ॥ హెచ్చింపుధర యియ్యవలెనని రైతులము ప్రార్థిస్తున్నాము.

పెద్దపల్లి ఫూర్‌ఫండు

ఇచ్చట గత సంవత్సరము తహసీల్దారుగారి ఆధిపత్యములో వర్తకులతో ఒక పూర్‌ఫండ్ కమిటి ఏర్పరచి, కమిటి తరఫున మార్కెటులో వర్తకులు ఖరీదు చేయు ప్రతి సరుకుపై పల్లెకి రెండణాల చొప్పున వసూలు చేసి. ఆ డబ్బును పేదల సహాయార్థమై ఉపయోగించవలెనని నిర్ణయించిరి. సుమారు ఆరుమాసములవరకు పూర్‌ఫండ్ వసూలు చేయబడెను. ఆరు ఏడువేలవరకు నిధిప్రోగై యుండుండవలెను అందులోనుండి సగము డబ్బైనను పేదల కొరకు ఉపయోగించి యుండలేదు. కొన్నివేల డబ్బు తహసీల్దారుపై అధికారులకు వార్‌ఫండ్‌కానుకగా సమర్పించినట్లు తెలియుచున్నది.

ఈ సంవత్సరము మళ్లీ పూర్‌ఫండు వసూలుకై గుమస్తాను పంపుతె వర్తకులు ఏవో సాకులు చెప్ప గుమస్తాను వట్టిచేతుల పంపుట చూచి, తేది ౬-౩-౪౫ ఉదయమున మార్కెటు ఆప వర్తకుల నందరిని తన వద్దకు పిలిపించి, బెదిరించగా ఇచ్చుట కొప్పుకొనిరి.

గద్వాలవార్తలు

బ్రహ్మశ్రీ గాదేపల్లి వీరరాఘవ శాస్త్రిగారి అకాలమృత్యువు.

బ్రహ్మశ్రీ గాదేపల్లి వీరరాఘవశాస్త్రి గారు కర్నూలు జిల్లానివాసస్థులు. సంస్కృత ఆంధ్ర భాషలయందు గొప్పపండితులు. శతావధానులు కవీశ్వరులు. ఇరవు గద్వాల హైస్కూలులో ప్రధాన ఆంధ్రపండితులుగా సుమారు పదిసంవత్సరములనుండి పనిచేయుచుండిరి. వీరికి అకస్మాత్తుగ నిమోనియా జ్వరమువచ్చి సోమవారము ౧౨-౨-౪౫ వ దినమున మరణించిరి వీరికి చిన్నభార్యయు ఇద్దరుచిన్నపుత్రులు, ఒకకొమార్తెయు వున్నారు. వీరిగౌరవార్థమైన హైస్కూలు లో స్మారక సభజరిగెను. ఆదినము స్కూలు మూయబడెను.

జాగీర్లకొలతలు

గద్వాల సంస్థానములో ౨౨ జాగీర్లువున్నవి. వీనిలో బందోబస్తు కానందున పేదరైతులు చాలాకష్టపడుచుండిరి. ఇప్పుడు ౧౦జాగీర్లలో కొలతలు చేయబడి బందోబస్తువారు వచ్చియున్నారు. తక్కిన జాగీర్లలో కూడా త్వరలో బందోబస్తు చేయించెదరని నమ్ముచున్నాము. మరియు నాయిబ్ గారు రామచంద్రరావుగారు శ్రీవారితో గద్వాలకువచ్చియున్నారు.

శ్రీమహారాణీగారిరాక

శ్రీ మహారాణీగారు ప్రస్తుతము గద్వాలకు వచ్చియున్నారు. [illegible]

కలరా

శ్రీశైలములో కలరావ్యాధి వుత్పత్తియై దేశమంతటను వ్యాపించెను. ఆవ్యాధి ప్రస్తుతము గద్వాల [illegible] కొన్ని [illegible] సంస్థానమున [illegible] టీకాలు [illegible] చున్నారు.

గద్వాల సంస్థానంలో చేరిన [illegible] గ్రామములో కలరావల్ల [illegible] జనులకు [illegible] ప్రబలించి, అందుచేత కలరా తగిలిన [illegible] సంస్థానంవారు [illegible]

విజ్ఞానవర్ధని

అత్యున్నత జలపాతము

ప్రపంచంలో గెర్సొప్పా, శివసముద్రం, వంటి జలపాతాలు ఉన్నవి. నయగారా అనేది జగత్ప్రసిద్ధమైనది కాని ప్రపంచ జలపాతములన్నిటిలోను ఎత్తైయిన జలపాతము సరియున్ని అమెరికాలో యోసెమైట్ అను కనుమలో ఉంది. అచ్చట ౨౫౦౦ అడుగుల ఎత్తునుండి నీటివరద దుముకుచుండును. ౩౫ అడుగుల వెడల్పున నీరు పాటుమ క్రిందికి పడును.

అపూర్వమగు వారధి

అమెరికాలోని సాన్‌ఫ్రాన్సిస్కోవద్ద ఒక పెద్ద వారధిని నిర్మించినారు. ౧౯౩౭ లో అది పూర్తియయ్యెను దాన్ని నిర్మించుటకు ౪ ఏండ్లు పట్టెను. దాని పొడవు ౯౨౦౦ అడుగులు, దానిక్రింద దిమ్మెలు లయిదే ఎల్లు మధ్యనున్న రెండు దిమ్మెల మధ్య ౪౨౦౦ అడుగుల పొడవుండును. పక్క దిమ్మెల మధ్య ౧౧౨౫ అడుగులపొడవు కలదు ఏ ఆధారము లేకుండా ౪౨౦౦ అడుగుల పొడవుగల వారధి ప్రపంచములోనెల్ల ఇదొక్కటే.

అమెరికా

అమెరికా ఖండమని మనమిప్పుడు వ్యవహరించుచున్నాము. పూర్వము దానిపేరేముండెనో అమెరికా అని పేరు మాత్రము క్రీ. శ. ౧౫౦౭ తర్వాతనే ఏర్పడెను. ఫ్లోరెన్సు దేశం వ్యాపారి అమెరిగో వెస్పుసీ అనువాడు అమెరికా ఖండమునకు వ్యాపారార్థం క్రీ. శ. ౧౪౯౯ లో వెళ్లి ఆదేశాన్ని వర్ణించి వ్రాసెను. అతడు ౧౫౧౨ లో చనిపోయెను. అతని పేరనే అమెరికా అను శబ్దమేర్పడెను. ప్రపంచములో ఇతర ప్రాంతాలలో లభించనట్టి మొక్కజొన్న, టర్కీకోళ్ళు, ఆలుగడ్డలు, పొగాకు అమెరికానుండియే ప్రపంచములో ఇతర ప్రాంతాలలోనికి వ్యాపించెను.

శ్రీపార్థివ సంవత్సర ఫలితాంశములు

దైవజ్ఞ వెంకట రాజేశ్వరజ్యోషి

శ్రీనిజామాంధ్రీయ పంచాంగ కార్యాలయము శంకరంపేట

ఈ సంవత్సరమున రాజు గురు, మంత్రి శుక్రుడు, సేనాధిపతి గురు, పూర్వసస్యాధిపతి చంద్రుడు, అపరసస్యాధిపతి శుక్రుడు నీరసాధిపతి రవి రసాధిపతి బుధుడు, ధాన్యాధిపతి శని జగల్లగ్నాధిపతి చంద్రుడు వర్షలగ్నాధిపతి కుజుడు ఇత్యాది పాలకవర్గ మేర్పడుటవలన లోకకల్యాణమంకురించును, ప్రపంచ రాజకీయములలో అనేక గొప్పమార్పులు తటస్థించును. జనులు సదాచార సంపన్నులై సుఖముగలవారై రోగబాధలేనివారలగుదురు. భూమిని వివాహోత్సవాది మంగళకార్యములు యజ్ఞయాగాదులు జరుగును. జనులునిర్భయముతోనుందురు, అగ్నిచోరాద్యుపద్రవములకుగురియగుదురు, రాజులు రణశక్తి గలవారగుదురు. శత్రుసముదాయముయొక్క రక్తము కాల్వలై పారును. యుద్ధము శాంతించును, రాజులు కోపిష్ఠులగుదురు. ధర్మనిరతులగుదురు, కోశములు ద్రవ్యహీనములగును. భూమినుండి వస్తువులు గురియును, తటాకములు, బావులు, నదులు మున్నగు జలాశయములు ఉదకముతో నిండియుండును, ఫలపుష్ప సస్యధాన్యాదు లభివృద్ధినొందును. వర్తకులు ధాన్యముల క్రయవిక్రయముల వలన లాభము నొందుదురు, రాగిచందనము రత్నములు, మణులు ముత్యములు అభివృద్ధినొందును, శొంఠి పిప్పళ్ళు యెల్లిగడ్డ, కోష్ఠు, హింగు, మున్నగునవి విశేషముగ లభించును నూనె నెయ్యి మున్నగు రసవస్తువులు అర్ఘవృద్ధినొందును, సర్వధాన్యములు ఫలించును. సర్వదేశములయందు సుభిక్షము. వైశాఖ బ॥౧౨ మృగశిర ప్రవేశము, జ్యేష్ఠశుక్ల ౧౧ గు॥ ఆర్ద్రా ప్రవేశము, అధిక చైత్ర శు॥ మొదలు నిజ చైత్ర శు॥ ౫ వరకు, శుక్రమౌఢ్యము, భాద్రపదశు॥ మొదలు ఆశ్వీజ ౧౧ బు॥వరకు, గురుమౌఢ్యము మార్గశిర శు ౧౩ సో॥ మొదలు ఫాల్గుణశు॥౬ వరకు శుక్రమౌఢ్యము జ్యేష్ఠశు॥౨ [illegible] పుష్కరా ప్రవేశము జ్యేష్ఠ మార్గశిర [illegible] చంద్రగ్రహణములు, నవగ్రహాల స్థానవశమువలన శ్రీకృష్ణుడగుట వలన పశు గోసమూహము అభివృద్ధినొందుదు. ౪ నాల్గుపాదముల వర్షము ౧౨ వీసముల లెక్కన పంటలు ఫలించును. సర్వప్రాణులు సుఖముగలవై యుండుగాక.

చాంద్రసౌర మానములననుసరించి యీసంవత్సరము నామమైన ధనధాన్యములు సులభముగాలభించును. రాజులు బంగారము మున్నగుధనము నొసగుదురు. మరియు సదుధర్మవంతులై సుఖింతురు.

కార్తస్వత్సమాన ప్రకారము రాజు రణశక్తిగల రాజు ఆయుధములతో కొట్టబడిన శత్రుసముదాయముయొక్క రక్తము కాల్వలైపారును, భూమి మధ్య వర్షసస్యములు గలదైనను జనులు సంతోషింతురు.

గురు ఉదయమువలన [illegible] వర్షము సస్యాభివృద్ధి [illegible] ప్రజలకు భయము కలుగును.

ఈసంవత్సరం రాజు గురువగుటవలన బ్రాహ్మణులు [illegible] రాజులు [illegible] ప్రజలకు [illegible] సుభిక్షము కలుగును.

[illegible] గోసమూహము అభి[illegible] ధాన్యము [illegible] వృద్ధినొందును. [illegible]

[illegible]

పూర్వసస్యాధిపతి చంద్రుడగుటవలన మంచి వర్షము కురియును. సమస్తధాన్యము ఫలించును. జనులు సుఖముగలవారగుదురు.

శుక్రుడు అపరసస్యాధిపతి యగుట యీసంవత్సరం [illegible]

[illegible]

హ్మణులు యజ్ఞయాగాదు లొనర్తురు. వివాహోత్సవాది మంగళకార్యములు జరుగును.

రసాధిపతి బుధుడగుటచే వెదురులు, దావులు, నదులు మున్నగు జలాశయములు నిండియుండును. శొంఠి పిప్పళ్ళు యెల్లిగడ్డ కోష్ఠు హింగువ మున్నగునవి దొరుకుట దుర్లభము. అల్లనేరెడు, చింత [illegible] యిప్పచెట్లు [illegible] అభివృద్ధి నొందును.

ధాన్యాధిపతి శనియైనందున ధాన్యములు లభించుట దుర్లభము. రాజుల కోశములు నాశమునొందును. కొట్లవ్యష్టియు దొంగలు విజయము నొందుదురు. జనులకు అగ్నిరోగాద్యుపద్రవముల బాధయు.

అదిలేకుంటే యిదిలేదు

౧. పసువులేనిదే పశువులేదు
౨. పశువులేనిదే పెంటలేదు.
౩. పెంటలేనిదే పంటలేదు.
౪. పంటలేనిదే ప్రజలులేరు.

సూర్యాపేట గుమస్తా సంఘ కార్యదర్శిగారి నిర్యాణం

సూర్యాపేట గుమస్తా సంఘకార్యదర్శియగు శ్రీ పోతుగంటి నారాయణ గుప్త ౧-౩-౪౫ తేదిన కీర్తిశేషులైరి ఏలూర్యాపేటలో గుమస్తాసంఘమును నిర్మించినవారితో [illegible] ఎన్నో విషయాల సాధించిరి [illegible] చేయుటయే కర్తవ్యముగ పెట్టుకొన్న [illegible] వర్తకులను యెదిరించి తక్కిన వర్తకులతో ఐక్యత నిర్మించి వారిశ్రేయస్సుకైఅన్ని విధాల తోడ్పడిరి. మార్కెటులో రైతులకు జరుగుచున్న అన్యాయాలను పోగొట్టుట కైపట్టుదలతో కృషిచేసి విజయం సాధించ గలిగిరి. ఇటీవల ఆంధ్రరాష్ట్ర గుమస్తాసంఘములో సూర్యాపేట పైపున ప్రాతినిధ్యంవహించి రాష్ట్రసంఘానికి కార్యవర్గసభ్యులుగా యెన్నుకోబడినారు అట్టియీ ప్రజాసేవకుడు సుమారు ౨౫దినాలు టైఫాయిడు వ్యాధిచే బాధింపబడి మృతి నొందారు.

సాయంకాలము ఆంధ్రమహాసభకార్యాలయంలో [illegible] శోకసభ చేయబడెను.

"సూర్యాపేట పౌరులు స్థానిక గుమస్తా సంఘనిర్మాతలలో నొకరును ప్రజాసేవకులును కార్యకర్తలును అయిన శ్రీ పోతుగంటి నారాయణగుప్తగారి అకాలమరణానికి తమ సంతాపాన్ని వెలిబుచ్చుచు కీర్తిశేషుల కుటుంబమునకు తమసానుభూతిని ప్రకటించుచున్నారు." అనితీర్మానించిరి.

× ×

హైదరాబాదు ప్రభుత్వం వారిట్లు తెలుపుచున్నారు. మంచి సదుద్దేశ [illegible] చేసేవారికి రక్షించి విధిగా సన్మానాలు చేస్తారు.

౧. [illegible] త్యాగం చేసి పనిచేసిన వారికి హైదరాబాదు [illegible] ఇస్తారు [illegible]

౨. [illegible] పతకాలు [illegible]

౩. [illegible] రెండు [illegible] ఇస్తారు.

[illegible]

ఆంధ్ర బాలసంఘ ఆరవ వార్షికోత్సవము

మహబూబునగర్ ౭-౩-౪౫

నిన్న సాయంత్రం గం ౫౹౦ లకు శ్రీదిరుడు వేంకట శేషయ్యగారి అధిపత్యమున ఒక బహిరంగసభ జరుపబడెను.

అధ్యక్షులు కవిసభ ఒక ఘంటకాలము గంభీరోపన్యాసము గావించిరి. వారి ఉపన్యాస సారాంశమేమన ఈ సంఘం ఆంధ్రభాషా సేవచేస్తూ దాని సంస్కృతిని నిలుపుటకు "ఆంధ్ర సంస్కృతి" యను మాసలిఖిత పత్రికను వ్రాస్తు భాషాసేవ చేయుచున్నది. ఇదె సేవకాన్వితముగా నుండుగాక యని యాశీర్వదించిరి.

మనుష్యునకు ఏకాగ్రత అవసరమనియు, దాని సాధనవల్ల, అన్ని కార్యములు సిద్ధించుననియు దీనిని ప్రశంసించుచు శ్రీ రాధకృష్ణలాంటి ప్రఖ్యాతి పండితులు తెల్పిరనిరి. ప్రస్తుత ప్రపంచములో ముందంజ వేయుటకు యువకులేయనియు. వీనిలో విద్యార్థులదే గొప్ప భాగమై యుండవలయుననియు, వీరు చాల వఱకు విజ్ఞానసిద్ధను, మేధావిత్వమును సంపాదించుటకై పాటుపడవలయునని ప్రబోధించిరి.

కార్యదర్శి ఏ. రంగారావుగారు వార్షికనివేదికను చదివి వినిపించిరి. "ఆంధ్ర సంస్కృతి" లిఖిత పత్రికా సంపాదకులగు ఏ. చన్న కేశవులుగారు తృతీయ వార్షిక నివేదికను చదివి వినిపించిరి.

హైద్రాబాదు విద్యార్థుల పక్షమునకు సభకు వేంచేసిన శ్రీ వెంకట రామారావుగారు అధ్యక్షులవారి ఉపన్యాసమును అక్షరము విడువకుండా ప్రతి విద్యార్థి అమలులో పెట్టవలయుననియు విద్యార్థులకు బళ్లలో ఉండవలసిన పుస్తకాలనుకూడా ఉపాధ్యాయులిచ్చుట లేదు వాటిని సంపాదించుటకై ప్రతివారు నడుముకట్టవలయుననిరి.

బాల సంఘమువారి దేశభక్తులను నాటకా ప్రదర్శనము జరిగెను. వీనిలో మోహనా పాత్రధారియగు శ్రీ రఘురామరాజు, రామయ్యపాత్ర ధారియగు శ్రీ గాలిరెడ్డి, జట్టి పాత్రధారియగు శ్రీ రాగారావు గార్ల అభినయము ప్రశంసనీయమైనది. వారికే బహుమతులుకూడా లభించెను. అధ్యక్షులవారు కూడా ఈ లాంటి నాటికా ప్రదర్శనాలు జరుగవలయునని కోరిరి. బుఱ్ఱకథ చెప్పిన లక్ష్మన్నకూడా మెచ్చుకొనినారు.

ధర్మ వైద్యాలయము

మానుకోట ఎలా వర్తకి.

మానుకోట సేవా సంఘ యాజమాన్యమున కోరివి జాతరలో ధర్మవైద్యాలయమొకటి నెలకొల్పబడి యాత్రకు వచ్చిన వారికి పది దినములు వైద్యసాహాయము చేయబడినది. మొత్తము ౧౫౦౦ మంది రోగులకు ముఖ్యముగా గజ్జి, కండ్లరోగములు, కాల్పులు గాయములు మొదలగు వాటికి చికిత్స చేయబడినది రు౹౫-౧౦-౦ విరాళములు దొరికినవి అందురు౹౫-౬-౦ వ్యయమయ్యెను వైద్యాలయమునకు మందులు సామానులు ఉచితముగా యిచ్చుటయేగాక వచ్చిన బీదలకు అహోరాత్రములు చికిత్సచేయుటయందు నిమగ్నులైన కే. వీరయ్య వి. గోపాల్‌రావు గార్లకును విరాళము యిచ్చియు యింకా యితర విధముల సాహాయపడిన మహాశయులకు వైద్యాలయమునకు స్థలము తీసుకొనకుండ అభిమానముచూపిన స్థానిక అధికారులకు సుమా కృతజ్ఞతలు.

ఇట్లు
కే. వాసుదేవు. సేవాసంఘ కార్యదర్శి.

ఆత్మకూరు సంస్థానవార్తలు

లెవీ చాలానులు

అమరచింత సంస్థానములో ఇదివరలో లెవీ స్కీము చాలానులు లేకుండెను. ఇప్పుడు ౨౦౦ కేసుల వరకు చాలానులైనవి. ధాన్యం ఇంట్లో ఎక్కువపెట్టుకొని తక్కువతెలిపినందున చాలానులైనవి. కాని ఒకటిరెండు చాలానులు న్యాయవిరుద్ధంగా కనబడుచున్నవి. అప్పంపల్లిలో ఒకనివద్ద కొన్నిపల్లాల మిటికిళ్లున్నవి. మిటికిళ్లుఅనువప్పుజాతిధాన్యమును మనుష్యులు తినరు. వాటినిపశువులకు దాణాగాపెట్టుదురు. దానిని ఎక్కడా మిటికిళ్లను నూర్పిన మాటలేదు. అయిన అవి మనుషుల ఆహారంకావు. అట్టి మిటికిళ్ల వార్తను తెలువలేదనిచాలైనను చాలానుచేసినారు. లెవీధాన్యం వసూళ్లను గట్టిగా చేస్తున్నారు. కొన్నిగ్రామాలలోని బీదరైతులవద్ద ఉండేధాన్యము లెవీకిచాలదు. మాపంటంతా తీసుకొనిపోయినా తక్కువధాన్యం మేమెక్కడనుండి తెచ్చిపెట్టగలము. మేము ఇక ఎట్లు జీవించవలెను. అని చాలామంది బీదరైతులుదుఃఖిస్తున్నారు.

జి రఘునాథ్ మల్
...
అన్నిరకముల ... వ్యవహారి...
...

... సరాష్ట్రములో స్త్రీ విద్య చాలా వెనుకబడియున్నది.

శ్రీమతి కొలిపాక సత్యవతీ దేవిగారు.

నిజాంరాష్ట్ర ఆంధ్రసారస్వత ప్రబోధ సప్తాహ సంవత్సరము ఫిబ్రవరి ౨౦ వ తేదీ ఖమ్మంమెట్టులో మహిళావేదిక నుండి శ్రీమతి కొలిపాక సత్యవతి దేవిగారొసంగిన ఉపన్యాసం స్వవిశేఖరి)

సోదరీమణులారా!

ఆంధ్ర సారస్వత సమితివారిచే ఏర్పాటు చేయబడిన యీనాటి శ్రీవిద్యా ప్రబోధసభ శ్రీమతి ఆరవపల్లి సత్యవతీదేవిగారి అధ్యక్షతన జరుపబడవలసియుండెను వారు అస్వస్థులుగా యుండుటచే సభాధ్యక్షురాలుగా నన్ను సారస్వతసమితివారు కోరిరి నాకుకొన్నిపనుల తొందర ఉండియూ వారికోరికను తిరస్కరింపజాలకుంటిని. కావుననూ అవకాశమును కల్పించిన ఖమ్మం ఆంధ్ర సారస్వత సమితివారికి నావందనములు. ఓపికతో చివర వరకూ నిశ్శబ్దముగా నుండి సభను విజయవంతము చేయగలందులకు సోదరీమణులకు నాప్రార్థన.

"మనరాష్ట్రములో స్త్రీవిద్య"

ముదితల్ నేర్వగరాని విద్యగలదే ముద్దారనేర్పించినన్ అని శ్రీయుత చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులుగారు వ్రాశారు. నిజంగానేర్చుకుంటే రాని విద్యఏది? కానిస్త్రీలకు యిట్టిఅవకాశం మనభారత దేశంలో, ముఖ్యంగా మన నైజాం రాష్ట్రములో చాలాతక్కువ. ఒకసారి పల్లెలపై మనదృష్టి మరల్చితే ఏమికనబడుతుంది? బాలికలకు విద్యనేర్పు పాఠశాలలు లేకపోగా బాలురకుగూడాచాలాతక్కువే అందుచేతనే యితర రాష్ట్రముల కన్నమనరాష్ట్రము విద్యయందునూ విజ్ఞానమునందును చాలావెనుకబడియున్నది. అందులో స్త్రీవిద్యయందు పూర్తిగా వెనుక బడినదనుటకుసందేహములేదు.

స్థానిక బాలికలవిద్య

మన ఖమ్మం మెట్టుపంటి వస్తుక స్థానము బుడమై వేలపైగా జనాభాగలదు, అందుబాటు పదివేలయిననూ స్త్రీలుందురు కదా! యింతజనాభాగల పట్టణములో స్త్రీలకు ఒక హైస్కూలు గానీ, మిడిల్ స్కూలుగానీ లేదు. పోవుటచాలావిచారకరము. ప్రభుత్వం ద్రమలో ఇంతేజనాభాగల పట్టణములో కనీసము ఒక మిడిల్ పాఠశాలయైనను ఉండియుండును అందు మాతృభాషలోనే అనగా తెలుగుభాషలోనే విద్య నేర్పించబడును. మనయిప్పటి సర్కారుపాఠశాల వరిస్థితిననుసరించంగా మనఆంధ్ర బాలికలకు ఏలాటి ఉపయోగములేదు. అందుచేతనే స్థానిక ప్రముఖులు "ఆంధ్రబాలికా పాఠశాల" అనుపేరుతో ఒకవిద్యాలయమును నడుపుచున్నారు తెలుగుభాషలోనే చదువు నేర్పబడుతూ వుండుటచేత అచ్చటమన పిల్లలు వందకు పైగా వెళ్ళిచదువుకొనుటకు అవకాశం కల్గింది ఇంకా చాలామంది చదువుకొనుటకు పాఠశాలలు పంపుటలేదు. శ్రద్ధగైకొని పాఠశాలలకు తప్పక పంపవలయునని హెచ్చరించుచున్నాను.

"నేటి బాలిక రేపటి తల్లి"

మనము బాల్యావస్థను దాటియున్నాము చిన్నతనమునందు బాలురవలెనే బాలికలుకూడా చదువుకొనుటకు అవకాశముండును, వయసుమీరిన పిదప సంసార బాధ్యతల మీద పడినతర్వాత, మనము బొత్తిగా విద్యనేర్చుకోలేము. అందుచేత స్త్రీలు పుట్టినప్పటినుండి చాలా తక్కువ కాలములోనే చదువు ముగించవలసివచ్చుచున్నది.

మనలో చాలామందికి ఒక అనుమానముగలదు అసలుస్త్రీలుచదువుకొనకపోయినఏమి?—చదివి ఉద్యోగాలేమైనా చేస్తారా! అని అసలు యీసందేహము చాలాకాలమ్మునుండనే పోగొట్టుకొనవలసియుండెను. అసలు చదువు కొనుట ఉద్యోగములకొరకు కాదు జ్ఞానమును అభివృద్ధిపరచు కొనుటకొరకు. అనగా ప్రపంచ పరిస్థితులను సులువుగా తెలుసుకొనుట. మంచిచెడుగులను తెలుసుకొని గల్గుట సంసారచక్రమును సులువుగా పాలించుకొన జాలుటకొరకే చదువు అవసరము. శిశువులను చక్కగా పెంచుటకును. వారియొక్కయు ఇంటిలో అందరియొక్కయూ ఆరోగ్యమును సరిగా కాపాడుకొనుటకు కూడా విజ్ఞానము అవసరము. విజ్ఞానము విద్యనేర్చుటచేత వృద్ధిపొందును. అందువల్లనేను హెచ్చుగా చెప్పదలచినదేమనగా నేటి యీమనసభను జరిపించుటకు పూనుకొన్న ఆంధ్ర సారస్వత సమితివారు భాషాభివృద్ధికి తగు విధముల ప్రయత్నము జరుపుచున్నారు. అట్టి అవకాశమును మనముచక్కగా ఉపయోగించుకొని జ్ఞానమును అభివృద్ధిపరచుకొనవలయుననియూ వారిచే ఏర్పాటు చేయబడుచున్న సారస్వత పరీక్షలకు కూడా మనము తయారయి విజయము పొందవలయుననియూ ప్రార్థించుచున్నాను.

నిజాంరాష్ట్రీయ ద్వాదశాంధ్ర మహాసభా హ్వాన సంఘము

ఓరుగల్లు

ఏ ౧౩౦-౧౫౫-౧౫ ఆదివారం నుండి ... లో హనుమకొండ పోలిసు... ద్వాదశాంధ్ర మహాసభ అత్యంత వైభవముగా జరుపబడును.

దేశములో విద్యావేత్తలను కళలను చరిత్రము ... వస్తువులను ప్రోత్సహించి ... మహాసభలో ప్రదర్శనము గాను ఆంధ్రదేశములో ... వస్తుసముదాయమును మహాసభవారి ప్రదర్శనమందు అలంకరించియుంచి పూజుట తమ ప్రజ్ఞావిశేషములను ప్రదర్శించి ఆనందదాయకముగు ఆహ్వానించి ప్రకటించవలెనని కోరుచున్నాము.

సభకు విచ్చేయువారు ముందుగా తెల్పినచో వారికి తగువసతులనేర్పాటు చేయుదుము.

ఆహ్వానసంఘ అధ్యక్షుడు
నూ. రామకోటేశ్వరరావు
ప్ర. స. కార్యదర్శి
...

కాంగ్రెసుపై మేజిస్ట్రేటు దాడి

నాగపూర్ ౯ మార్చి

నాగపూర్ నందు ముఖ్య కాంగ్రెసు కార్యకర్తల సమావేశ మొకటి జరిగినది. వీనిలోని విషయాలు పత్రికా ప్రకటన చేయబడ కూడదు, అయినను నాగపూరు జిల్లాఅదనపు మేజిస్ట్రేటు కె. యం. దస్తూర్ గారు కాంగ్రెసుపేరుతో నిషేధింపబడిన ఏకార్యములు గాని మారువేషములో యున్న కాంగ్రెసు సంస్థలు చేయరాదని హెచ్చరించిరి. మారువేషపు కాంగ్రెసు సంస్థలలో నాగపూర్ రాష్ట్ర కాంగ్రెసు ప్రతినిధి సంఘం రాజకీయ నిర్మాణ సహాయక ... కాంగ్రెసు ... కమిటీలు చేరినవనియు. ... కాంగ్రెసు పేరుతో అంకితపెట్టబడిన కార్యక్రమాన్ని అమలు చేస్తున్నవనిచెప్పి తమహెచ్చరికను వ్యతిరేకించగా ... చినట్లయితే ప్రభుత్వము చర్య తీసుకుంటుంద... వినారు.

కాంగ్రెసు నాయకు లెవ్వరూ ప్రత్యేకంగా ప్రకటనలు చేయుటకుగాని రాజకీయేతర సభలలో రాజకీయాలు మాట్లాడుటకు గాని మానుకోవలెనని అయినా మత భాషచేశారు.

దస్తూర్‌గారికి జవాబుగా బాపుమహాత్ముని ౧౪ మాత్ర ప్రణాళిక ను అమలు చేస్తున్నామనీ ప్రస్తుతము ఏరాజకీయ ఉద్యమము నడపెట్టకావనీ, ప్రస్తుత ప్రణాళిక ఏవిధముగానూ న్యాయవిరుద్ధము కాదనీ తెలిపినట్లు తెలుస్తున్నది.

ఆంధ్రసారస్వత పరిషత్తు ఖమ్మంసమితి

(నూతన ఎన్నికలు)

అధ్యక్షులు— శ్రీఅనుల పూర్ణానందంగారు
ఉపాధ్యక్షులు—శ్రీకోదాటి నారాయణరావుగారు
కార్యదర్శులు—శ్రీఘటికాల నీలకంఠరావుగారు
శ్రీనుగ్గల తిరుమలరావుగారు
సభ్యులు— శ్రీ టి. రామానుజస్వామి వై. సత్యమూర్తి, సో. వెంకటశాస్త్రి, ...నాటి పాండురంగారావు, హరిశేషయ్య, జె. వెంకటేశ్వరరావు, కే. చంద్రమౌళీశ్వరరావుగార్లు.

ఖమ్మం సమితివారు పార్థివసంవత్సర నూతన సభ్యులనుకూడా చేర్పించుచున్నారు. ఉగాదినుండి ఆశురాస్వత పరీక్షలప్రకారము శిక్షణ తరగతులు ప్రారంభించనున్నారు.

హబ్బా డబ్బా
రిజిష్టర్ సర్కార్ ఆలీ నెం ౩౯

పిల్లల కొరుగుళ్ళరోగము లేక దబ్బ ... కడుపునొప్పి మలబద్ధకము ... పిల్లల అన్నివిధములైన వ్యాధులకు రామబాణము వంటిది.

౭౨ మాత్రల వెల ౧ రూపాయి
౧౨ మాత్రల వెల ౪ అణాలు
వాడే రీతితో దొరకును

ప్రతి గ్రామములో
ఏజంట్లు అవసరము
మీరు తొందరగా దరఖాస్తుఇచ్చిన మొదల చాలాకమీషను ఇవ్వబడును

దేశి దవాఖానా
ఫోన్ నెం ౩౯౭౪
మొజంజాహి మార్కెటు వద్ద
హైదరాబాదు - దక్కన్

SHARLA SNUFF
షర్లా-స్నఫ్
SHARLA SNUFF Co.
HYDERABAD DN.

నరాళా నస్యము
నిర్మలమైన పొగాకుచే తయారు చేయబడినది. ... ఉపయోగించి ... దానిగుణము మీకు తెలియగలదు
అన్ని దుకాణములలో
దొరకును

జననశాస్త్రి
రాబోవు సంతతిని సంతోషకరమైనదిగను
ఆరోగ్యకరమైనదిగను తయారుచేయుము

... మీ ... వివిధ గర్భకోశములను దృఢపరచును, మరియు వారిని ... రోగము ... కాపాడును, బిడ్డలు పుట్టినప్పు ... అని బాల్యావస్థలోనే ... నిరూపించబడినది.

అన్ని చోట్లను దొరకును
తయారుచేయువారు:—
హైదరాబాదు కెమికల్ అండ్ ఫార్మసూటికల్ వర్క్సు లిమిటెడ్
హైద్రాబాదు-దక్కన్
Khan & ..on

పూర్తిగా నయము చేసికొనుటకు
ట్రేడుమార్కు
జాండువారి
కాఫో - కోడి - వాసక
1. దగ్గు ... ఉపశమనము కలుగజేయు మందులు గలవు. త్వరలోనే దగ్గును నివారించును.
2 అద్భుతమైన, మరియు దీర్ఘకాలమునుండి ఉన్న రొమ్మునడిమి దగ్గును పూర్తిగా నయముకాగలదు.
3. మరియు ఇతర ... ఆమోఘముగావని చేయును. ... జేయండి.
జాండుఫార్మావర్క్సు, లిమిటెడ్ బొంబాయి.
నిజాంరాష్ట్రపు ఏజంట్లు
డి. జె. పారిఖ్ అండుకో., సికింద్రాబాదు

రక్తదోషములకు సార్స్ ... చర్మవ్యాధులకు
సవా మేహములచే బనిచు కురుపులను, గున్నలను గజ్జికురుపులను, దూపునాల్లను, రక్తమును శుభ్రపరచును. ఎనిమిది రోజుల ఔషధము.
సీసా రు. 1-8-0

మా వద్ద
... స్త్రీరోగములకు ... ఆయుర్వేదౌషధములు, ... దొరకును.

ఏజంట్లు కావలెను
వాసుదేవ ఆయుర్వేద ఫార్మసి
హెడ్డాఫీసు:
సుల్తాన్‌బజారు హైదరాబాదు దక్కన్

ఈ రోజులలో వచ్చెడి
క్షయ, ఉబ్బసం, దగ్గు, ...
శ్లేష్మం పడుట, పిల్లికూతలు, జ్వరం, ... ఆమోఘంగా ౩ రోజులలో గుణం చూపుటకు గ్యారంటీ. ... ముందుగా పంపవలెను.
డా. రత్నం అండ్ సన్సు, ... హైదరాబాదు

నిజాంరాష్ట్రాంధ్రులకు మావిజ్ఞప్తి

ఆంధ్రమహాసభ ఏది?

కమ్యూనిస్టులసభ ఆంధ్రమహాసభకాజాలదు

కమ్యూనిస్టుల కుతంత్రం. సహజంగా కమ్యూనిస్టులు ప్రజాయుత జాతీయసంస్థలలోయున్న వ్యక్తుల దూషణతో ప్రారంభించి వర్గద్వేషమును పురికొల్పి జాతీయాధ్యున్నతిని ఆటంకపరుస్తూ వుంటారు. అదే విధంగా మనదేశంలోకూడా వీరు ప్రజాయుద్ధమనే మిషతో ఆంధ్రమహాసభలో వ్యక్తిదూషణ వర్గద్వేషమూ కల్పించి చీలికలు తెచ్చారు. గతసంవత్సరం వీరితో హృదయపరివర్తన కోరుతూ జాతీయవాదులు ఆంధ్రమహాసభలో పనిచేయకుండా రొంగినతర్వాత వీరు జరిపిన వడకొండవసభ కమ్యూనిస్టుల సభగా మారింది ఇప్పుడున్న జాతీయవాదులంతా ఏకమై పనచేస్తూవుంటే వీరికి కోపమెందుకు? ప్రజలే యీనాడు యదార్థాన్ని గ్రహిస్తున్నారు.

పోటీసంస్థ. కమ్యూనిస్టుల వడకొండతో ఆంధ్రమహాసభ దాని కార్యనిర్వాహకవర్గములు అక్రమసంస్థలని ప్రజానాయకులు ప్రకటించినందుకు విపరీతాందోళనను లోనై వేరుగా కమ్యూనిస్టులసభ ఆంధ్రమహాసభ పేరుతో ఉపక్రమంలో ఉపయోగించవలసి వచ్చినందుకు విచారపడుతున్నారు. వేలకొలది కరపత్రాలను దేశంమీద విరజిమ్ముతున్నారు. అయితే పాపం భారతదేశమంతటా జాతీయ మహాసభల్లో వారిని చేర్చుకొనక నిరాకరించినందుకు యేమితోచక "ఐక్యత" అనేమిషతో కాంగ్రేసుమీద వారికున్న వైషమ్యాన్ని వెళ్లగక్కుతున్నారు. హింసాకాంతకూడా వెనుదీయటంలేదు రష్యా జాతీయతనే భారత జాతీయతగా నిర్వచిస్తున్నారు. మనకు ప్రత్యేకమైనదాని మనకు శతాబ్దాలనాటి సంస్కృతి వున్నది ఏదిదే శతాబ్దంయత విషయమును కాదనకూడదు. మనకు దేశాభ్యున్నతిని కోరుతూ యున్నారు. వారు ఆంధ్రమహాసభ స్థాపకులైన ప్రజాసేవకుల ఏకాలానికి యెటువంటి కార్యక్రమ పడదని మో స్పష్టంగా వారు ప్రకటించారు. విదేశీ కమ్యూనిజాన్ని దాన్నే ప్రాణంగా కలిగివున్న కమ్యూనిస్టులనూ ఆంధ్రమహాసభనుండి వేరుచేయమని విజ్ఞప్తిచేశారు. ప్రజలంతా యేకమై నూతన తేజంతో ఆంధ్రుల సర్వతోముఖాభివృద్ధికి పాటుబడ్డానికి వర్గకలహాలను మానుకొని ప్రజాచైతన్యానికి క్రమవికాసం చెంద చేయాలని కోరారు అట్టి నాయకులు వరంగల్ వద్ద మడికొండలో జరుగనున్న ౧౨ వ ఆంధ్రమహాసభ పోటీమహాసభ యెప్పటికీకాదు.

గాంధీవంగారి నాయకత్వాన్ని కమ్యూనిస్టులు వొప్పుకుంటారా? గాంధీజీ రైతుకూలీలదే రాజ్యం అని చెప్పిచ్చారు. వారిని కమ్యూనిస్టులు ప్రజాశక్తి పత్రికలో మాత్రం నాయకుడన్నారు ప్రజలలోదన పంటల ప్రతినిధి అని దుష్ప్రచారం చేశారు. గాంధీజీ నాయకత్వంమీదనే విశ్వాసముంచే కాంగ్రేసునుండి కమ్యూనిస్టులను తొలగించక నేపోరుచు ఆచార్య రంగా గారు తనజీవితం రైతాంగానికి అర్పించిన అఖిలభారత కిసాన్ మహాసభను ఆయన జైలుకు వెళ్ళినతరువాత జోషీమొదలావారు ఆక్రమించి తమ శర్త్వాన్ని ప్రబోధించారు. రంగాగారు విడుదలకాగానే కిసాన్ కాంగ్రేసును స్థాపించి యీ ముఠావారిని వెళ్ళగొట్టారు. అందుకని రంగాగారిలాంటివారినికూడా కమ్యూనిస్టులు దేశద్రోహులని ప్రచారంచేస్తున్నారు. కాబట్టి మనం కమ్యూనిస్టుల దుష్ప్రచారాన్ని ప్రతిఘటించి జాతీయసంస్థల్లోచేరి జాతీయైక్యతకు ప్రయత్నిస్తున్నాం.

మడికొండలో జరుగబోయే ౧౮, ౧౯, ౨౦ అర్దిబెహెస్తు ౧౩౫౪ ఫ. ౧౨ వ ఆంధ్రమహాసభలో ప్రజలంతా పాల్గొని జయప్రదంగా జరుపుతారని ఆశిస్తున్నాము.

(ఒరంగల్ జిల్లాకమిటి)

బస్తరు సంస్థానము తెలుగు పాఠశాలలు

ఆంధ్రోపాధ్యాయుల అవశ్యకత

జయపురం (ఒరిస్సా) ౨౩-౨-౪౫

బస్తరు సంస్థానం దక్షిణ భాగమంతయు ఆంధ్ర ప్రాంతమౌటచేత, సంస్థానాధికారులు ౮ ప్రాథమిక పాఠశాలలను ౧౯౪౫ వ సం॥ మే: నెలలో స్థాపింప నుద్దేశించినారు.

హైద్రాబాదు సంస్థాన ఆంధ్రమహాసభవారు, దేశసేవా పరాయణ బుద్ధిగల వుపాధ్యాయుల్ని యెన్నుకొనిగురిని పంపి, బస్తరు సంస్థానంలో తెనుగు భాషను నిలువబెట్టుటకు కృషిచేస్తారని విశ్వసించుచున్నాను. ఈసంస్థానంలో అన్ని వస్తువుల చౌకయగుటచేత జీతములు తక్కువయే జీతములు తక్కువ. యుద్ధం ముగిసిన ఈ కార్యం పూనుకోకపోతే సంస్థానమంతా హిందీ మయమౌతుంది.

ట్రయినుడు టీచరు-రు-౧౫-౩-౨౦

అన్‌ట్రయిన్డు టీచరు-రు-౧౨-౩-౧౫

౧౦-౩-౪౫ తేదీలోపుగా ఆంధ్రోత్సాహముగల దేశసేవా పరాయణులు ఈ దిగువ ఎడ్రసుకును వ్రాయవచ్చును.

శ్రీ వి. కామేశ్వరరావు
డెప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్సు
బస్తరు స్టేటు.

పార్టీప్రచార పత్రికలు

వార్తాపత్రికలు కానేరవు.

ఛందో నియమబద్ధముగు కవిత్వమే కవిత్వము దరణగాని వచనవ నిరసింపవీలులేదు. (స్వ.వి)

కాంతాలక్ష్మి అతృతి పాఠశాలల వ... ఒ ... తేదీ ఖానుసారు ... నుండి ... శ్రీ విద్యాభివర్ధనీ ప్రబోధ సప్తాహము జయప్రదంగా ముగించబడినది. మొదటి దినకార్యక్రమముగా పత్రికా పాఠకుల సమావేశము సమితి కార్యాలయములోనే శ్రీయుత ... మూర్తిగారి అధ్యక్షతనజరిగినది. ప్రతిదినమును దీనిలో పత్రికలను చదువువారెందరో సమావేశమునకు హాజరైరి ... మహా ప్రపంచం మొదలగు శీర్షికలపై ఆయావక్తలు వారికివిజ్ఞాన ప్రబోధముల కుపయుక్తమౌ వార్తాపత్రికల ద్వారా విధియనియూ, మనదానుండి వెలువడుచున్న ఆంధ్ర ఆంధ్ర ప్రభ మొదలగు పత్రికలవంటి స్థాయికి మనదిన పత్రికలు యింకనూ రాలేకుండుట విచార కరమనియూ, కొందరు విమర్శనలను వెలిబుచ్చిరి. అధ్యక్షులవారు తమ ఉపన్యాసములో పార్టీప్రచార పత్రికలు వార్తాపత్రికలు కానేరవనియూ, అవి పార్టీప్రచార గ్రంథములు కర పత్రములవంటి రచనా పత్రికలే యగునని యూ అయినను పాఠకులు వాటి నిరసించక తప్పక చదువుచుండుట అవసరమనియూ చెప్పిరి. వారుమనరాష్ట్ర పత్రికలను గురించి మనవిచేయుచూ దినపత్రికలలో వార్తలకే హెచ్చుస్థానముండుటను సారస్వతమునకు ఎక్కువ అవకాశముండదు. అందువల్లనే ఆంధ్ర ఆంధ్రప్రభ మొదలగు దినపత్రికలు సారస్వత విజ్ఞాన ప్రబోధముల కొరకై ప్రత్యేక వ్యాసములను వారముల సేకరించి ఒకవార పత్రికను తీయుచున్నారు. మనకు అట్లుగాక శ్రీయుత అడవి బాపిరాజుగారు మీజాన్ సంపాదకులుగా నుండుట వల్ల దినపత్రికయందును సారస్వత సేవకు అవకాశము దొరకుచున్నది. అందువల్ల మనల గ్రంథసారస్వతమునకు హెచ్చుసేవచేయ జాలుచున్నారు. పైసారస్వత సేవనుగుర్తించిన పిదప మీజాన్ పత్రికా సంపాదకులనూ ముఖ్యముగా శ్రీయుత అడవిబాపిరాజుగారికి మనసమితియొక్క కృతజ్ఞత నర్పించుచున్నాము. ఇతోధిక సారస్వత సేవచేయుచున్న తెలంగాణా గోలకొండ పత్రికలకు మన ధన్యవాదములర్పిరి.

వ్యాసరచన పోటీలు వక్తృత్వ పోటీలు ఏర్పాటు చేయించబడినవి. హెచ్చుమంది విద్యార్థులే పాల్గొన్నారు ఒక్కొక్క దినము స్థానిక ప్రముఖుల ఒక్కొక్కరి అధ్యక్షతన కార్యక్రమములు పూర్తిగావింపబడెను.

కవి సమ్మేళనము

ఫిబ్రవరి ౨౪ వ తేదీ సాయంత్రం ఐమండి శ్రీయుత అరవపల్లి రామకృష్ణగారి మేడమీద వెన్నెలలో కవుల సమ్మేళనము జరుపబడినది. అధ్యక్షులు శ్రీ కొండపల్లి శ్రీనివాసరావుగారు విచ్చేయనందున శ్రీయుత చిలుకూరి శ్రీరాములుగారధ్యక్షత వహించిరి. కవులు కమలదళంగు చదివి వినిపించిరి నా శరధి కృష్ణకూ చార్యులవారి "స్వాతంత్ర్యం స్వాతంత్ర్యం అనేగేయము యల్లాప్రగడ కృష్ణమూర్తిగారి భారతీయ ప్రబోధ పద్యాలు బాగావున్నవి కవిత్వ లక్షణమును గూర్చియు దాని ప్రాశస్త్యము గూర్చియూ అధ్యక్షులవారు వివరించిరి.

సమితి ఎన్నికలు

ఫిబ్రవరి ౨౬ తేదీన హైద్రాబాదునుండి కేంద్ర పరిషత్తు కార్యదర్శి చిదుర వెంకటశేషయ్యగారున్నూ పరిషత్ కార్యదర్శి ౨౦.వెం.నరసింహాచార్యులు గారున్నూ విచ్చేశారు. శ్రీచిదురువారి అధ్యక్షతన సమితినూతన ఎన్నికలు జరుపబడినవి. శ్రీయుత ఆదుల పూర్ణానందం గారు అధ్యక్షులుగను శ్రీయుత కోదాటినారాయణరావుగారు ఉపాధ్యక్షులుగను ఇటికాల సీతారామరావుగారు సుగ్గల తిరుమలరావుగార్లు కార్యదర్శులుగను ఎన్నుకొనబడిరి.

మహిళా సభ

యీ ప్రబోధ సప్తాహము సందర్భముగా మహిళాసభ శ్రీమతి కొలిపాక సత్యవతీ దేవిగారి అధ్యక్షతన అరవపల్లివారి సత్రములో ఎంపి ప్రవరిసాయంత్రం జయప్రదంగా జరుపబడినది స్థానిక ఆంధ్రబాలికా పాఠశాల విద్యార్థినులచేత్రీ విద్యాప్రబోధ మునకోటీలు ఏర్పాటుచేయబడినవి పలువురు మహిళామణులు శ్రీవిద్యపై ప్రసంగించిరి.

వార్షికోత్సవము

చివరదినము ౨౮ వ తేదీన సమితి వార్షికోత్సవము జరుపబడినది సమితి అధ్యక్షులగు శ్రీయుత ఆదుల పూర్ణానందం గారే సభాధ్యక్షులుగా ఏర్పాటు చేయబడిరి ప్రముఖుల ఉపన్యాసముల అనంతరము బహుమతి ప్రధానములు జరుపబడెను ముఖ్యబహుమతులు సమితివారిచే గ్రంథరూపమునసే యొసంగబడెను మొత్తముమీద యీ ప్రబోధసప్తాహము జయప్రదముగా ముగించబడినది స్థానికులలో చాలా ప్రబోధము కలిగించినది.

సరస్వతీ పాకెట్ డిక్షనరి

బజారులోనున్న ఈమాదిరి నిఘంటువులలో శ్రేష్ఠమైనది. సుమారు 17,000 ఇంగ్లీషు మాటలకు తెలుగు అర్థములు వివరముగా వ్రాయబడినవి. ఇదిచేతనున్నవారికి సాధారణముగా పెద్దనిఘంటువుల అక్కర ఉండదు. హైస్కూళ్ళలో చదువు బాలబాలికలకు, ప్రయివేటుగా ఇంగ్లీషు నేర్చుకొనువారికి, ట్యూటర్లకు మిగుల ఉపయోగకరము. పాకెటు సైజు, గ్లేజుకాగితాలు, 885 పేజీలు. గిల్టు కాలికో వేల రు. 2-0-0

పేజీలు 840 **సంపూర్ణభక్తవిజయము** వెల 600

మనఆంధ్రులెరుగని మహాభక్తుల చరిత్రము లెన్నో యిందున్నవి. కావుననే యిదిసంపూర్ణ భక్తవిజయము. హిందూదేశమంతయు తిరుగలేనివారును, అనేకభాష లెరుగనివారును, స్వయముగ మహాభక్తులను, సేవించి యుండనివారును, ఇది చదివిననే భక్తియొక్క సంపూర్ణత తెలుసుకొనగలరు దళసరి కాగితాలు క్యాలికో బైండు, రు. 6 ముందేపంపిన పోస్టేజి తెలుపు వారికి ఖర్చులు భరించి పుస్తకం పంపెదము.

పేజీలు 6118 **వస్తుగుణప్రకాశిక** వెల రు 6

ఆయుర్వేద భూషణ, భిషగ్వర వేటూరి వాసుదేవశాస్త్రీవిరచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికల పేర్లను, తెలుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు. రసవీర్య విపాకములు, గుణగతులు, గొప్ప ఔషధ యోగములు నవీనవైద్యుల మతమునను సరించి గుణములు వివర్ణింపబడినవి. రు. 6-0-0 మనీఆర్డరు పంపి దగ్గర రైలు స్టేషన్ పేరు తెలుపు నెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము.

నవలలు-నాటకములు-కథలు

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటకమనిన ఒకని జీవితమును చమత్కారముగా ... నవ్యమైన ఒక ఘట్టమును వివరించి చెప్పునది. సరస్వతి గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు, 35 ఇతర పుస్తకములు ఇందుకు చేయబడినవి.

వలయువారు:— పబ్లిషర్సు, సరస్వతి పవర్ ప్రెస్, రాజమండ్రి అన్నివారసేది.

మీ కవసరమగు కోటింగులకు
మరియు
షేర్వానీలకు
★
మాచిల్లర దుకాణమునకు రండి
... మా ...
ఇండియన్ స్టోర్స్ & ఇండస్ట్రీస్ లి.
9, 7 ... హైదరాబాద్ ...

FIHO
ఫైహో

ప్రఖ్యాతివహించిన హొజొరీసరుకులు. గుడ్డలు అండర్‌వేర్లు బనియన్లు స్వెటర్లు సాక్సులు మేజోళ్ల దస్తీలు స్విమింగ్ కాస్ట్యూంలు

అన్ని చోట్ల దొరకును

ది ఫైన్ హోసైరీమిల్సు లిమిటెడు

ప్రధానకార్యాలయము గుల్జార్ హౌజు

The Fine Hosiery Mills Ltd.,

Alhed:-

శ్రీ అంబాళ్ నెం. 1 మద్రాసు నస్యము

అసమానమగు పేరును కీర్తియును బొందినది

మాఆఫీసర్సు స్పెషల్ నస్యము

3 రంగుల డబ్బాలలో అన్నిచోట్ల దొరకును

డబ్బా పైని యివ్వబడిన కనబరచి గుర్తు ట్రేడ్‌మార్కును గమనించి కొనుడు

శ్రీ అంబాళ్ అండ్ కంపెని.
తపాల్ పెట్టె నెం 3 మద్రాస్

హైదరాబాద్

కోఆపరేటివు డొమినియన్
బ్యాంకు లిమిటెడు

స్థాపితము — మార్చి ౧౯౪౪ సం

అధ్యక్షులు

దివానాబహాద్దర్ యస్. అరవముదయ్యంగార్ యం. బి. ఇ. సీనియరు పెడరల్‌కోర్టు అడ్వోకేట్

ఉపాధ్యక్షులు

జనాబ్ మౌల్వీ నజీర్ మీర్జా సాహెబ్ యం. ఎ. (కె. పెట్) బి. ఇ. (లండన్)

ప్రిన్సిపాల్ ఉస్మానియా ట్రైనింగు కాలేజి

అన్నిరకముల నూతన బ్యాంకింగు వ్యవహారములు హాలీ కబ్లాదు మార్కెటులు జరుగును

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు కొనండి

12 సంవత్సరములు తరువాత గంటకు నియమగల ప్రతి సర్టిఫికెట్లు చెల్లించబడును. కొన్న తేదీనుండి మూడు సంవత్సరములు గడచిన తరువాత జమచేసిన సైకము లగిసలాభముతో కలిపి వాపసు యివ్వబడగలదు. బ్యాంకువారు అందరకు సౌకర్యం కలిగించు ఉద్దేశ్యముతో యీసర్టిఫికెట్లను కొను ఏర్పాటు చేసినారు.

ఆర్. రాఘవాచారి
అసిస్టెంటు మేనేజరు

నిజాంరాష్ట్ర

ఆంధ్ర సారస్వతపరిషత్తు

"పార్థివ" సంవత్సరాది సందర్భమున
ఆంధ్ర మహాజనులందరికిని,
పరిషత్తు శాఖల కార్య కర్తలకును,

పరిషత్తు పరీక్షలకు జదువనెంచు అభ్యర్థులకును పరిషత్తునకు ఎన్నియో విధముల తోడ్పడిన ఉదారులను ఇందుమూలముగా అభినందనములుసమర్పించబడు చున్నవి.

ఆంధ్ర మహాజనులు ఆనాడు పరిషత్తు ప్రార్థనపై ఈ క్రింది దీక్షాధారణముచేయవలెను.

౧. ఆంధ్రులు ఒకరి కొకరు కలిసికొన్నప్పుడెల్ల, ఆంధ్రములోనే మాటలాడవలయును.

౨. ఆంధ్రములోనే పరస్పరము ఉత్తరప్రత్యుత్తరము జరుపుకొను చుండవలయును.

౩. ఆంధ్ర పత్రికలను ప్రతిదినము తప్పక చదువుచుండవలెను.

౪. ఆంధ్రులకెల్ల కొలది ఆంధ్రములో ధీరముగా ధారాళముగా ఉపన్యసించ అభ్యసించ వలయును

౫. ప్రతివిద్యాధికుడు తన అవకాశములో అక్షర పరిజ్ఞానములేని ఆంధ్రులను దగ్గరకు చేరదీసి అక్షరాస్యులనుగా చేయుటకు ప్రయత్నించవలయును.

విధేయుడు
బిదురు వెంకటశేషయ్య.
గౌ॥ కార్యదర్శి. ౧౩-౩-౪౫

నేత్రచికిత్సాసభలో హైదరాబాదు మహాప్రధానిగారు ఇట్లు మాట్లాడిరి.

మీకు స్వాగతం ను. ఘ. వ. వారిట్లు తమకు సందేశమంపుచున్నారు. "నా ప్రధాన నగరంలో మీకు స్వాగతమిచ్చుటకు నాకానందమైనది. ఇప్పుడు నా రాజ్యములో ఔరంగాబాదులో మూడవక్యాంపువేసి కంటిచికిత్సలు చేస్తున్నారు. మీపరిశోధనలు మీ ఆలోచనలు విజయవంతమగుగాక"

